క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నేతాజీ యువజన సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రానికి చెందిన బింగి బాలరాజు దంపతులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి పిల్లల పేరిట నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.10వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఈ పత్రాలను శనివారం వారికి అందజేశారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న చేరాల హిందుజాకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గునిగంటి రమేశ్, ఉపాధ్యక్షులు వేముల పాండు, కుడికాల రాంనర్సింహ, ప్రధానకార్యదర్శి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి వంగూరి రాజు, సహాయకార్యదర్శులు వంగూరి పాండు, గునిగంటి వెంకటేశ్, ముప్పిడి శ్రీనివాస్, శెట్టి నాగరాజు, వంగూరి శేఖర్, మస్నం ప్రసాద్, కీర్తి సంజీవ, ధీరజ్, కీర్తి శేఖర్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

భువనగిరి: ఈ నెల 18న జరిగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సినీ నటుడు, గౌడ సంఘం నాయకుడు జై హింద్‌గౌడ్ కోరారు. శనివారం భువనగిరి పట్టణంలోని ఖిలా వద్ద జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రవికుమార్, అంజయ్య, మల్లేష్, సత్యనారాయణ, లింగస్వామి, నరసింహ తదితరులు ఉన్నారు.

పల్లె జంగారెడ్డి ఆశయాలు సాధించాలి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యం

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పల్లె జంగారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగవారిగూడెంలో జంగారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి, స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బచ్చనగోని గాలయ్య, శ్రీనివాస్, పల్లె శేఖర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నర్సింహ, యాదయ్య, సైదులు, జంగయ్య, శంకరయ్య, యాదగిరి, భీమారెడ్డి, గోపాల్‌రెడ్డి, గాలయ్య, మహేష్, పెంటయ్య, సుధాకర్, సత్తిరెడ్డి తదితరులున్నారు.

బీజేపీ జిల్లా కోశాధికారిగా గుజ్జ సోమనర్సయ్య



సోమనర్సయ్యను సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : బీజేపీ జిల్లా కోశాధికారిగా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన గుజ్జ సోమనర్సయ్య శనివారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకుడు తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్‌రెడ్డి, మోత్కూరు మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్, ఎన్‌ఆర్‌ఐ భీమిడి తిరుమల్‌రెడ్డి, మహేశ్వరం సంజీవ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా మల్లారెడ్డి

ఆత్మకూరు(ఎం): బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు(ఎం) మండలం పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన తడిసిన మల్లారెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ ఆయనకు నియామకపత్రం అందజేశారు.

రమణేశ్వరంలో శత రుద్ర శివలింగ ప్రతిష్ఠాపన



పూజలు నిర్వహిస్తున్న సిద్ధగురు

భువనగిరి: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోగల రమణేశ్వరంలోని శివశక్తి షిర్డీ సాయి అనుగ్రహ మహాపీఠంలో శనివారం శత రుద్ర శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి 34 శివలింగాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాపీఠంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

నందకిశోరా.. నవనీతచోరా..

- వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

భువనగిరి: పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదవితరణ చేపట్టారు. మండలంలోని బాలం పల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక భువనగిరి, జనగాం, చేర్యాల కమిటి అధ్యక్షులు దేవేంద్ర,పంచాక్షరి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో శనివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు వేషధారణలతో అలరించారు. అనంతరం ఉట్లు కొట్టి సందడి చేశారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రం – 2లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో యాదవులు ఊరేగింపుగా స్థానిక బొడ్రాయి వద్ద ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు పురుగుల మల్లయ్య, మాజీ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, మాజీ ఎంపీటీసీ సభ్యుడు జంగ శ్రీను, జంగ వెంకటనర్సు, వడకాల యాదగిరి, జంగ సతీష్, పురుగుల రమేష్, పవన్, జంగ శివ, జంగ నాగరాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో మల్లాపురానికి వెళ్లే దారిలో ఉన్న గోశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గోమాతకు సంప్రదాయంగా పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణుడి చిత్రపటానికి ప్రత్యేక అర్చన చేసి, పూజలు జరిపించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త నర్సింహమూర్తి, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీబీనగర్: కృష్ణాష్టమి సందర్భంగా బీబీనగర్ మండలంలోని మహదేవ్‌పురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారికి ద్రవ్యాభిషేకం, భజనలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. వేడుకల్లో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొడుతున్న చిన్నారులు



సంస్థాన్ నారాయణపురంలో ఉట్లు కొడుతున్న యువకులు

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. దుబ్బల వేణుగోపాల్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సంస్థాన్ నారాయణపురంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఎస్ఐ జగన్ ప్రారంభించారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని చందన స్కూల్, విశాలభారతి పాఠశాలల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలల్లో ఉట్లు కొట్టారు. ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



భువనగిరి: బాలంపల్లిలో కృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న త్రైత సిద్ధాంత సేవా సమితి నాయకులు



మోత్కూరులో పూజలు చేస్తున్న యాదవ కులస్తులు



బీబీనగర్: కృష్ణాష్టమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లిలో..



ఆలేరులో..

పేదలందరికీ రేషన్‌కార్డులు అందజేస్తాం

- ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. వలిగొండ మండల వ్యాప్తంగా మంజూరైన 3వేల రేషన్ కార్డులను శనివారం మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే అందాయని, పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద వారికి ఉపయోగపడే విధంగా సన్న బియ్యం అందజేస్తున్నామని తెలిపారు. మన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, స్థానిక మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, మాజీ ఎంపీపీలు చిట్టెడి జనార్దన్‌రెడ్డి, నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, గూడూరు శివాశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, ఉపేందర్ బోస్, నాగేశ్వర్, కిష్టయ్య, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ పాల్గొన్నారు.



వలిగొండలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

రూ.15వేల పింఛన్ ఇప్పించేలా చూడాలి

సంస్థాన్ నారాయణపురం: కండరాల క్షీణిత వ్యాధిగ్రస్తులకు రూ.15వేల పింఛన్ ఇప్పించేలా చూడాలని టీఎండీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ లింగవారిగూడెంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ప్రగతి నివేదిక పుస్తక ఆవిష్కరణ

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామ మాజీ సర్పంచ్ చేగూరి భిక్షపతి కుమారుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త చేగూరి మల్లేశం తన సొంత నిధులతో అభివృద్ధి చేసి, రచించిన ప్రగతి నివేదిక పుస్తకాన్ని శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మల్లేశంను అభినందించారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

రామన్నపేట: గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్ కార్మికుల విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. రామన్నపేట గ్రామ పంచాయతీ కార్మికులకు జిల్లా పంచాయతీ అధికారులు జారీచేసిన గుర్తింపు కార్డులను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు మృతిచెందితే వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, నకిరేకంటి రాము, గాదె ఎల్లయ్య, మంచాల రేణుక, బూడిద ముత్తయ్య, కాడె యాదమ్మ, గోగు మహేష్, ఉప్పునూతల నర్సింహ, చిత్రకంటి శోభ, కొండగడప నవీన్, శ్యాం, రాములు, యాదమ్మ పాల్గొన్నారు.



రామన్నపేట: గ్రామ పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న కల్లూరి మల్లేశం

సీపీఎం శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

మోత్కూరు : మోత్కూరులో ఈ నెల 18, 19 తేదీల్లో జరిగే ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు మండలాల ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శనివారం మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు పానుగుల్ల రమేష్, ఎన్నం వెంకట్‌రెడ్డి, ఎన్నం కళమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

నల్లపోచమ్మదేవి దైవయజ్ఞం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని నల్లపోచమ్మదేవి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం దైవ యజ్ఞం నిర్వహించారు. అంతకుముందు గణపతి పూజ, అభిషేకం, పూజలు జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కట్కూరి పాండురంగం, గౌరవ అధ్యక్షులు కొయ్యడ నర్సింహ, గునిగంటి మల్లేశ్, తండ వెంకటేశ్, ఉపాధ్యక్షులు డబ్బీకార్ సాహేశ్, చంద్రశేఖర్, రాజారమేశ్, ప్రధాన కార్యదర్శి బొడిగె లింగంగౌడ్ పాల్గొన్నారు.

దళిత యూత్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగ (కందుకూరి) శేఖర్, ఉపాధ్యక్షుడిగా బచ్చలకూరి సాగర్, ప్రధాన కార్యదర్శిగా దాసరి ఎలేందర్, కోశాధికారిగా కందుకూరి అఖిల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కందుకూరి వినోద్‌కుమార్, గ్రామస్తులు గడ్డం నరసింహ, కందుకూరి ప్రకాష్, గడ్డం లక్ష్మయ్య, జిట్టా సోమయ్య, దాసరి తిరుమలేష్, కందుకూరి మురళి, కందుకూరి లక్ష్మయ్య, గడ్డం రమేష్, చేడె మధు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

అడ్డగూడూరు: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్ఐ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లిలో గ్రామంలో గల కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల నిరోధంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు

- గ్రామాల్లో నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్లు
- రూ.లక్షలు ఖర్చు చేసినా ప్రయోజనం శూన్యం
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ఆలేరురూరల్ : పల్లెలను పరిశుభ్రంగా మార్చడంతో పాటు చెత్త నుంచి సంపద సృష్టించి పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా ప్రతి గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించింది. ఇందుకోసం ఒక్కో సెగ్రిగేషన్ షెడ్‌కు రూ.2.5లక్షల ఖర్చు చేసింది. అయితే వీటి నిర్వహణను గాలికి వదిలేయడంతో అవి ఇప్పుడు నిరుపయోగంగా మారాయి. దీంతో చెత్తను కంపోస్టు ఎరువులు తయారు చేయాలనే లక్ష్యం నీరుగారుతోంది.

మండలంలో ఇలా..

మండలంలో 16 గ్రామాలు ఉండగా 14గ్రామాల్లో సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బంది తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించాలి. సేకరించిన చెత్తను తరలించేందుకు ప్రతీ పంచాయతీకి ట్రాక్టర్‌ను సైతం కొనుగోలు చేశారు. అక్కడ కంపోస్టు షెడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అరలలో తడి, పొడి చెత్తను వేరుచేయాలి. వర్మీ కంపోస్టు తయారుచేసి అమ్మగా వచ్చిన సొమ్మును గ్రామపంచాయితీ అభివృద్ధికి వినియోగించాలి. కానీ ఆచరణలో మాత్రం అమలుకావడం లేదు. కొన్ని పంచాయతీల్లో ప్రారంభంలో కొంతమేర ఆసక్తి కనబర్చిన అధికారులు.. వాటిని పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన షెడ్లు నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారాయి. కనీసం ప్రజలకు తడి, పొడి చెత్తపై కూడా అధికారులు అవగాహన కల్పించడం లేదు. మరికొన్ని గ్రామాల్లో ఇప్పటికీ చెత్తను ఆరుబయటే పడేస్తుండడం గమనార్హం.

అధికారుల పర్యవేక్షణ లోపం

మండలంలోని పలు గ్రామాల్లో చెత్తను డంపింగ్‌యార్డులకు తరలించడం లేదు. గ్రామాల్లో చెత్త రోడ్లు, డంపింగ్‌యార్డుల బయట దర్శనమిస్తున్నాయి. చెత్త నుంచి తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతుంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రోగాలు వచ్చే అవకాశం ఉన్నది. అధికారుల పర్యవేక్షణ లోపంతో చెత్తను డంపింగ్‌యార్డులకు తీసుకెళ్లకుండా ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.



కొలనుపాకలో నిరుపయోగంగా ఉన్న సెగ్రిగేషన్ షెడ్



కందిగడ్డ తండాలో పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా ఉన్న సెగ్రిగేషన్ షెడ్

వినియోగంలోకి తీసుకొస్తాం



గ్రామ పంచాయతీల్లో తడి, పొడి చెత్తను సేకరిస్తున్నాం. సంపద కేంద్రాల్లో ఈ చెత్తను వేరు చేసి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి రోజు ప్రతి ఇంటి నుంచి చెత్తను ట్రాక్టర్ ద్వారా సేకరిస్తున్నాం

– అనురాధ ఎంపీఓ, ఆలేరు మండలం

వాలీబాల్ జిల్లా జట్టుకు పాముకుంట విద్యార్థుల ఎంపిక

రాజాపేట : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో అండర్ – 15 సబ్ జూనియర్ పోటీలకు పాముకుంట జెడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి రంగ అభిక్షిత, నాయిని సుకన్యలు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈమేరకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు చందా రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో సరూర్‌నగర్‌లోని వాలీబాల్ అకాడమీలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రజా నాట్యమండలి మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం): రామన్నపేటలో ఈ నెల 20, 21న ప్రజాకవి సుద్దాల హన్మంతు కళా ప్రాంగణంలో నిర్వహించే ప్రజా నాట్యమండలి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు కోరారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి మండల అధ్యక్షుడు సంగపాక స్వామి, కార్యదర్శి ఎల్లంకి స్వామి, డివిజన్ కార్యదర్శి ఎలిమినేటి నాగేష్, సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు నోముల స్వామి, కందడి అనంతరెడ్డి, సామ శ్రీనివాసరెడ్డి, కూరపాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి పాటుపడిన గొప్పనేత వాజ్‌పేయి



ఆలేరు: వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



గుండాలలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరు: ఆలేరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్నో సంస్కరణలతో దేశంలో పేదల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కామిటికారి కృష్ణ, తునికి దశరథ, వడ్డెమాన్ నరేందర్, బందెల సుభాష్, ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్, సుక్కరాజు, ఎగిడి సంపత్, ఎలగందుల సురేష్, రాజు, సందీప్, నర్సింహులు, వెంకటేష్, స్వామి పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలో శనివారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకుడు తాటిపాముల లింగస్వామి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జువ్వగోని మధు, రవ్వ సత్యనారాయణ, చిక్క బాబురావు, తాటి కుమారస్వామి, నక్క భాను, రుద్ర యాదగిరి, మిర్యాల నాగార్జున పాల్గొన్నారు.

గుండాల : మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతిని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, కప్పెరి నాగిరెడ్డి, సురేష్, మదన్‌మోహన్‌రెడ్డి, సాయి తేజ, రఘుపతిరెడ్డి, నాగరాజు, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శనివారం శ్రీసాయిబాబా దేవాలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణ దాత కోడూరి నరేందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సునీత జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్టలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆమె నివాసం వద్ద కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాల వేడుక



భువనగిరిలో బోనాల ఊరేగింపు



బీబీనగర్: రాఘవాపురంలో బోనాలను శ్రీకంఠమహేశ్వర ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

భువనగిరి: పట్టణంలోని బహార్‌పేట, ఎల్‌బీనగర్, రాంనగర్, గాంధీనగర్‌లో శనివారం బోనాల పండుగ నిర్వహించారు. స్థానిక పెద్దమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైజ్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేశం, మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బీబీనగర్, రాఘవాపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో గౌడ సంఘాల ఆధ్వర్యంలో శ్రీకంఠ మహేశ్వర స్వామి బోనాల పండుగ నిర్వహించారు. స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.